## క్లుప్తంగా

### నేరం రుజువయ్యే వరకు నేరస్తులు కాదు..



మాట్లాడుతున్న అబ్దుల్ జావీద్‌పాషా

ఖమ్మంలీగల్: నేరారోపణలపై కారాగారంలో ఉన్న ముద్దాయిలు అనుమానితులుగానే పరిగణింపబడతారని, నేరం రుజువైనప్పుడే వారిని చట్టం నేరస్తులుగా చూస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావీద్‌పాషా తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెంలోని జిల్లా జైలును బుధవారం సందర్శించిన ఆయన మాట్లాడారు. ముద్దాయిల్లో ఎవరికైనా న్యాయపరమైన సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులను వచ్చేనెల 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చునన్నారు. జైలు పర్యవేక్షణాధికారి ఎ.శ్రీధర్, జైలర్ జీ.లక్ష్మీనారాయణ, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.వలరాజు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రాల్లో సాంకేతిక పరిజ్ఞానం

ఖమ్మంగాంధీచౌక్: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలుచేయాలని జిల్లా సంక్షేమాధికారి తాళ్లూరి సుమ సూచించారు. కలెక్టరేట్‌లోని శాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన సేవలను అందించాలని, ఈక్రమంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వొచ్చన్నారు. అనంతరం లబ్ధిదారులకు పోషకాహారం పంపిణీ, వైద్యసేవలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పెరటి తోటల పెంపకంపై సూచనలు చేశారు. ఉద్యోగులు పానుగోటి సంపత్, లలిత, శ్యామిలి, హరీష్, ప్రసాద్, రమేష్, సితార, కోటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### వ్యవసాయ భూమి, ఇంటి స్థలం ఇప్పించండి

నేలకొండపల్లి: ప్రభుత్వ భూమి కేటాయించాలని స్వాతంత్ర సమరయోధుడి భార్య రెవెన్యూ అధికారులకు విన్నవించింది. మండలంలోని రాయగూడెంకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడైన సమరబోయిన వెంకటప్పయ్య కుటుంబానికి సెంట్ భూమి కానీ, ఇంటి స్థలం కానీ లేదు. దీంతో ఆయన ఏళ్ల తరబడి అధికారులు చుట్టూ తిరిగినా ఫలితం లేక 2011లో ఏప్రిల్ 17న మృతి చెందాడు. అప్పటి నుంచి ఆయన భార్య లక్ష్మీబాయి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. బుధవారం కూడా తహసీల్‌కు వచ్చి డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్‌కు వినతిపత్రం అందించారు.

### ఎస్సైను కలిసిన నాయకులు

రఘునాథపాలెం: రఘునాథపాలెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కొండలరావును బుధవారం కాంగ్రెస్ మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు అరివికట్ల ప్రేమ్‌కుమార్, నాయకుడు కొట్టె రాజు ఉన్నారు.

### మహిళలకు రక్షణ కరువు

ఖమ్మంమయూరిసెంటర్: దేశంలో బీజేపీ హయంలో ప్రతీ రోజు ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ అన్నారు. బుధవారం నగరంలోని మంచికంటి భవన్‌లో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో సరళ మాట్లాడగా నాయకులు బండి పద్మ, అఫ్రోజ్ సమీనా, మెరుగు రమణ, మెహరున్నీసాబేగం, పత్తిపాక నాగసులోచన, పయ్యావుల ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

### యూపీ వాసికి అంత్యక్రియలు

ఖమ్మంక్రైం: ఖమ్మంలో రెండు రోజుల క్రితం మృతి చెందిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువకుడు శంకర్ మృతదేహానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. గుండెపోటుతో మృతి చెందిన శంకర్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకెళ్లే స్థోమత లేదని వన్ టౌన్ ఎస్సై వెంకటేశ్‌కు తెలిపారు. దీంతో అన్నం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు తన సభ్యులతో శంకర్ అంత్యక్రియలు నిర్వహించారు.

### పరుపుల పంపిణీ

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని బాలికల వసతి గృహంలో పూర్వ ఎస్సై జీ.స్రవంతి బుధవారం పరుపులు పంపిణీ చేశారు. ఈ పరుపులను కూసుమంచి సీఐ జితేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్సై జీ.సతీష్ పాల్గొన్నారు.

### 12న ప్రజాశాంతి పార్టీ కార్యాలయం ప్రారంభం

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రజాశాంతి కార్యాలయం ఈనెల 12న ఖమ్మం ముస్తఫానగర్‌లో ప్రారంభించనున్నట్లు పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రకాశ్ తెలిపారు. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు విఠల్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జంక్షన్‌లో జరపైలం..!

**ప్రమాదకరంగా మారిన శ్రీశ్రీ సర్కిల్, పుట్టకోట చౌరస్తా**

- తరచుగా ప్రమాదాలు, ప్రాణం కోల్పోతున్న వాహనదారులు
- అభివృద్ధి పేరిట తీసుకున్న చర్యలకు ఫలితం



ప్రమాదాలకు నిలయంగా మారిన శ్రీశ్రీ సర్కిల్

ఖమ్మంఅర్బన్: జిల్లా కేంద్రంలో కీలకమైన శ్రీశ్రీ సర్కిల్‌లోని జంక్షన్‌లో పెద్ద రింగ్ ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయనే ఆందోళన వ్యక్తమయ్యేది. దీంతో ఇటీవల చేసిన రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా కక్కడి రింగ్ తొలగించి శ్రీశ్రీ సర్కిల్, పుట్టకోట జంక్షన్లలో మార్పులు చేసి పునర్ నిర్మించారు. అయితే, గతంతో పోలిస్తే మరింత గందరగోళంగా మారడంతో ప్రమాదాలు తగ్గకపోగా మరింత పెరిగాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇందులో వైఫల్యం కొంత కారణంగా కాగా.. వాహనదారుల పట్టింపులేనితనంగా మరో కారణంగా తెలుస్తోంది.

**అన్నీ కలగాపులగం..**

నగరానికి ముఖద్వారంగా శ్రీశ్రీ సర్కిల్ ఉంటుంది. ఈ ప్రధాన జంక్షన్‌లో నగరంలోని రోడ్డు, బైపాస్ రోడ్డు కలుస్తాయి. దీంతో ఈ ప్రాంతం డేంజర్‌జోన్‌గా మారింది. వాహనాల రద్దీ, సాఫీగా రాకపోకలు సాగేలా నిర్మాణం జరగలేదు. బైపాస్ రోడ్డు నుండి నగరంలోకి రావాలంటే మార్గం లేక కిలోమీటర్ మేరా దూరంలో ఉన్న గోపాలపురం వెళ్లి యూటర్న్ తీసుకోవాలి. దీంతో వాహనదారులు అంత దూరం వెళ్లలేక రాంగ్‌రూట్‌లో వస్తుండగా వైరా నుంచి వస్తూ యూ టర్న్ తీసుకోవాలనుకునే వారు ఎదురుపడి ప్రమాదాలకు కారణమవుతోంది. ఇటీవల ఒక యువతి స్కూటీపై వైరా వైపునకు వెళ్తున్న క్రమంలో వైరా వైపు నుండి బైపాస్‌కు వెళ్లే లారీ ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందింది. ఇదే ఘటనలో మరో యువతి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతోంది.

**గోపాలపురం వద్దా అదే పరిస్థితి...**

గోపాలపురం వద్ద కూడా ఏర్పాటు చేసిన యూటర్న్‌లో గొల్లగూడెం రోడ్డు, రోడ్డు అనుకోని బొడ్రాయి, మరో వైపు గోపాలపురం గ్రామంలోకి వెళ్లే మార్గం ఉండడంతో అక్కడా రద్దీ నెలకొంటోంది. ప్రధాన రోడ్డు మార్గంలోనే శ్రీశ్రీ సర్కిల్, గోపాలపురం మధ్య ఓ చోట యూ టర్న్ ఇస్తే అందరూ గోపాలపురం వచ్చే ఇబ్బంది తప్పడమే కాక రద్దీ తగ్గిపోతుంది. నిత్యం ఈ రహదారిపై వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇంకా జంక్షన్ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా హోటళ్లు, షోరూంలు ఉండడంతో ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. అలాగే, రెండు వైన్స్ ఉండడంతో రాత్రి 10గంటల వరకు వాహనాలు సాఫీగా సాగక ట్రాఫిక్‌ఇక్కట్లు ఎదురవుతున్నాయి. ఇకనైనా ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించి జంక్షన్‌లో మార్పులు చేసి మరో యూ టర్న్ ఏర్పాటు చేయడమే కాక శ్రీశ్రీ సర్కిల్, గోపాలపరం యూ టర్న్, పుట్టకోట సర్కిళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే తప్ప ప్రమాదాల అరికట్టడం సాధ్యం కాదనే భావన వ్యక్తమవుతోంది.



గోపాలపురం వద్ద యూ టర్న్ కూడలిలో ఇష్టారాజ్యంగా వెళ్తున్న వాహనదారులు

**జంక్షన్ డేంజర్‌గా ఉంది..**



గోపాలపురం వద్ద జంక్షన్, యూ టర్న్ ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. శ్రీశ్రీ సర్కిల్ నుండి వాహనాలు ఇక్కడకు వచ్చి యూ టర్న్ తీసుకోవాల్సి ఉండడంతో రద్దీగా మారింది. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే ఫలితం ఉంటుంది.

– లకావత్ సైదులు, కార్పొరేటర్, 8వ డివిజన్

**వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలి**



ప్రధాన జంక్షన్ల వద్ద వాహనదారులు రాకపోకల సమయాన వేగ నియంత్రణ పాటించాలి. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవచ్చు. గోపాలపురం, పుట్టకోట యూ టర్న్ వద్ద జాగ్రత్తగా వెళ్తే ప్రమాదాలు జరగవు. – శ్రీహరి, సీఐ, ఖమ్మం అర్బన్

## గిరిజన తెగలు ఐక్యంగా పోరాడాలి



అభివాదం చేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

ఖమ్మంఅర్బన్: దేశవ్యాప్తంగా గిరిజన తెగలపై దాడులు చేస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలపై గిరిజన తెగలు ఐక్యంగా పోరాడాలని గిరిజన సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవం సందర్భంగా బుధవారం ఖమ్మం బంజారా భవన్ వద్ద తెలంగాణ గిరిజన సంఘం, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం, సేవాలాల్ సేన, తెలంగాణ గిరిజన సమైక్య, తెలంగాణ ఎరుకల హక్కుల పోరాట సంఘం, ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ... పోరాటాలతోనే హక్కులు సాధిస్తామని, అమరులఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ బస్కినాయక్, నాయకులు బానోతు కిషన్ నాయక్, రామ్మూర్తి నాయక్, బోడ వీరన్న, నాగేశ్వరరావు, భూక్యాకృష్ణ, గుగులోతు కుమార్, చంద్రం, బానోత్ మోతిలాల్, తారాభాయి, శ్రీకాంత్, కోటేశ్వరరావు, రమేష్, రామకృష్ణ, అనిల్ కుమార్, గుగులోతు రాంబాబు, వీరన్న పాల్గొన్నారు.

### ఆటో కార్మికులపై వేధింపులు

ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్‌టీయూ సభ్యత్వం పేరుతో రూ.10 వేలు వసూలు చేస్తూ ఆటో కార్మికులపై వేధింపులకు పాల్పడి దాడులు చేయడమే పనిగా బీఆర్‌టీయూ నాయకుల విధానాలు ఉన్నాయని ఐఎన్‌టీయూసీ నగర అధ్యక్షుడు నరాల నరేష్ అన్నారు. బుధవారం నగరంలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇటీవల జరిగిన ఐఎన్‌టీయూసీ సమావేశంలో ఆటో కార్మికులకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉచితంగా కిమ్స్ ఆస్పత్రిలో 50శాతం రాయితీతో కూడిన ఆరోగ్య కార్డు, రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని, పార్టీలకు అతీతంగా కార్మికులందరికీ ఇది వర్తింపజేసేలా కార్డులు ఇచ్చారన్నారు ఈ సమావేశంలో సంఘ నగర కార్యదర్శి విప్లవ్‌కుమార్, నాయకులు నాగరాజు, ప్రసాద్, బత్తుల వీరబాబు, సత్తార్ మియా తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా 'మేరా మిట్టి-మేరా దేశ్'

నేలకొండపల్లి: స్వతంత్ర వజ్రోత్సవ ముగింపు ఉత్సవాల్లో భాగంగా మండలంలో బుధవారం నిర్వహించిన 'మేరా మిట్టి- మేరా దేశ్' కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా ప్రతీ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీఓ కె.జమలారెడ్డి, సర్పంచ్‌లు వల్లాల రాధాకృష్ణ, పెంటమళ్ల పుల్లమ్మ, ఎంపీఓ సి.హెచ్.శివ, పాల్గొన్నారు.

### ఆర్థికసాయం

తిరుమలాయపాలెం: మండలంలోని బీరోలు, బందంపల్లి గ్రామాలలో పలు బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అందజేస్తున్న ఆర్థిక సాయాన్ని ఆయన కుమార్తె దీప్తి బుధవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు.

## 'గృహలక్ష్మి' దరఖాస్తు గడువు పెంచాలి



ఖమ్మంమయూరిసెంటర్: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



కూసుమంచిలో..

ఖమ్మంమయూరిసెంటర్: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు 20 రోజులు గడువు పెంచాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బండెల వెంకయ్య కోరారు. బుధవారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో ఐడీఓసీలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు రేపాకుల శివలింగం, కంకణాల అర్జునరావు, వీర్ల వెంకట అప్పారావు, రెంటాల యాదగిరి, ఆవుల మంగతాయి పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: గృహలక్ష్మి పథకం గడువును పెంచాలని జనసేన ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జ్ మిరియాల రామకృష్ణ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తాత ముత్తాతల నుంచి ఉన్న స్థలాలకు రిజిస్ట్రేషన్ అడగటం పేదల ఆశలపై నీళ్లు చల్లడమేనని పేర్కొన్నారు.

కూసుమంచి: సీపీఎం నాయకులు ఆధ్వర్యంలో తహసీల్దారు సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి ఎడివెల్లి రమణారెడ్డి, నాయకులు టి.లింగయ్య, శీలం గురుమూర్తి, తోటకూరి రాజు, గంగాదర్, కర్ణబాబు, సర్పంచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పెంచాలని పీడబ్లు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని కోరారు. గడువు తేదిపై ఒక్కొక్కరు ఒక్కో రకంగా ప్రకటన చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి గడువు తేదీని పెంచాలని డిమాండ్ చేశారు.

ఖమ్మంఅర్బన్: గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పెంచాలని త్రీటౌన్ కమిటీ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్‌లో వినతిపత్రం అందించారు. కార్పొరేటర్లు ఎర్ర గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, రమ్య, నాయకులు శ్రీనివాసరావు, సైదులు, ఇమామ్, సారంగి పాపారావు, పి.జార్జి, తమ్మినేని రంగారావు తదితరులు పాల్గొన్నారు .

### 'ఎస్‌బీఐటీ'లో ముగిసిన శిక్షణ



శిక్షణ పొందిన విద్యార్థులతో చైర్మన్ కృష్ణ

ఖమ్మం సహకారనగర్: ఎస్‌బీఐటీ కళాశాలలో తొమ్మిది రోజులుగా టాస్క్ ఆధ్వర్యంలో ఒరాకిల్ అకాడమీ 'జావా ఫౌండేషన్ సర్టిఫికెట్ ప్రోగ్రాం' బుధవారంతో ముగిసినట్లు కళాశాల చైర్మన్ జి.కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, జి.సుభాష్ చందర్, రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఏఐఎస్‌ఎఫ్ నాయకులపై దాడి హేయం

ఖమ్మంమయూరిసెంటర్: చలో సెక్రటేరియట్ నిర్వహించినఏఐఎస్‌ఎఫ్ నాయకులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠరెడ్డి, పుట్టా లక్ష్మణ్ తో పాటు యూనివర్సిటీ ఏఐఎస్‌ఎఫ్ నాయకులు రెహ్మాన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, ఇటికాల రామకృష్ణలపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన డీసీపీ వెంకటేశ్వర్లును తక్షణమే డిస్మిస్ చేయాలని లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### జ్వరంతో విద్యార్థిని మృతి

ఖమ్మంఅర్బన్: ఖమ్మం 7వ డివిజన్ టేకులపల్లికి చెందిన బీటెక్ విద్యార్థిని యరదేశి శ్రీలక్ష్మి (18) జ్వరంతో బాధపడుతూ మృతి చెందింది. ఇంటర్ పూర్తిచేసిన ఆమె హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ కాలేజీలో చేరేందుకు వెళ్లివచ్చింది. ఇంతలోనే జ్వరం బారిన పడగా ఖమ్మంలో చికిత్స చేయించి హైదరాబాద్ తీసుకెళ్లండగా తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది. ఈమేరకు ఆమె కుటుంబాన్ని కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ తదితరులు బుధవారం పరామర్శించారు.

### వ్యక్తిపై దాడి, వాహనం దహనం

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురంలో గణపారపు ఉపేందర్‌పై అదే గ్రామానికి చెందిన ఇద్దరు దాడి చేశారు. ఉపేందర్ సోదరుడితో గ్రామానికి చెందిన ఈర్ల సాయి, చిలక రవి గొడవ పడుతుండగా ఆయన సర్దిచెప్పే యత్నం చేశారు. దీంతో ఆగ్రహించిన వారు దాడి చేశారు. అంతేకాకుండా ఇంటి ముందు నిలిపిన ఉపేందర్ ద్విచక్రవాహనంపై పెట్రోల్ పోసి నిప్పటించగా కాలిపోయింది. ఈ ఘటనలో సాయి, రవితో పాటు ఇనగాల సారధి, చామకూరి వెంకటేష్ పాల్గొన్నట్లుగా బాధితుడు చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

## ప్రతీ గ్రామంలో 75 మొక్కలు నాటాలి



జవాన్లను సన్మానిస్తున్న సత్యనారాయణ

ఖమ్మం మామిళ్లగూడెం: స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతీ గ్రామంలో 75 మొక్కలు నాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేశానికి సేవ చేసిన ఆర్మీ జవాన్లు, అలాగే స్వాతంత్ర్య సమరయోధులను పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో సన్మానించారు. ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య అధ్యక్షతన ఆర్మీ జవాన్లు గోపాల్‌రావు, పాండురంగారావు, వెంకటేశ్వరరావు, వీరస్వామి, రమేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, నాయకులు డాక్టర్ శీలం పాపారావు, నాయకులు రవీందర్‌రావు, జ్వాలా నర్సింహారావు, కోటేశ్వరావు, కార్తిక్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 'మిషన్ ఇంద్రధనుష్' పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న మేనేజర్ రమణ

నేలకొండపల్లి: మండలంలో జరుగుతున్న ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ (ఐఎంఐ) కార్యక్రమాన్ని బుధవారం జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సీ.హెచ్.రమణ పరిశీలించారు. మండలం లోని పైనంపల్లి, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెంలో టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. వ్యాక్సినేషన్‌పై తగిన సూచనలు అందించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి పిల్లల గురించి తల్లిదండ్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్.ఆర్.శ్రావణ్‌కుమార్, ప్రశాంత్, హెచ్‌ఈఓలు వీరన్న, చంద్రశేఖర్, ఏఎన్‌యంలు యశోద, నాగమణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దడవాయిల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందిస్తున్న సంఘం ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని దడవాయి సంఘ కార్మికుల ప్రతినిధులు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. 65 ఏళ్లు దాటిన దడవాయిల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలని, గౌరవ వేతనం లేదా, కనీస వేతన చట్టం ప్రకారం మార్కెట్ కమిటీలతో వేతనం చెల్లించాలన్నారు. రైతులకు మాదిరిగా దడవాయి మరణిస్తే కుటుంబానికి రూ. 5 లక్షల బీమా వర్తించే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ దడవాయి కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు రాంబాబు, అధ్యక్షులు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు మోటె కుమార్(ఖమ్మం), ప్రధాన కార్యదర్శి అప్పని కృష్ణ, సోమలింగం, ఎర్రంశెట్టి అశోక్ తదితరులు ఉన్నారు.


### దళితబంధు,'డబుల్' ఇళ్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న చెరుకుపల్లి బాలు

ఖమ్మం మామిళ్లగూడెం: కాటికాపరులకు దళితబంధుతోపాటు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని కాటికాపరి జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం కాల్వొడ్డులోని వైకుంఠధామంలో కుటుంబసభ్యులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నగరంలోని కాల్వొడ్డు మున్నేరు హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించే వారికి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కాటికాపరులు పంది వేణు, సైదులు, ఏపురితరుణ్, పడిశాల వీరస్వామి గట్టికొండ చుక్కయ్య కాశయ్య, లక్ష్మమ్మ, చుక్కమ్మ పాల్గొన్నారు.

### పాలేరులో జెండా ఎగరేస్తాం



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఖమ్మంరూరల్: బహుజనులందరినీ ఏకం చేసి పాలేరు నియోజకవర్గంలో నీలి జెండాను ఎగరేస్తామని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు అసెంబ్లీ ఇన్‌చార్జ్ డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి బీఎస్పీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే బీఎస్పీ రాకతో అణగారిన వర్గాల్లో ఆత్మస్థైర్యం పెరిగిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకమై ఒక్కతాటిపైకి వచ్చి నీలి విప్లవాన్ని తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీరాష్ట్ర కార్మిక విభాగం కార్యదర్శి మట్టె గురుమూర్తి, జిల్లా అధ్యక్షుడు బుర్ర ఉపేందర్ సాహూ, జిల్లా ఇన్‌చార్జ్ పీసీ.వీరాస్వామి, నాయకులు ఎన్నబోయిన. రమేష్, హలావత్. బోజ్యానాయక్ పాల్గొన్నారు.


### ఉచిత వైద్యసేవలు

ఖమ్మం మామిళ్లగూడెం: రెడ్‌క్రాస్ సొసైటీతో సంచార ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు అన్నారు. బుధవారం ఖమ్మంలో ఉచిత వైద్య సేవలను ప్రారంభించారు. డాక్టర్లు హరినాథబాబు, నరసింహారావు, సిస్టర్ సింధుప్రియ, ఖుద్దూస్, సంస్థ సభ్యులు వెంకటేశ్వర్లు, ఎండి.గౌస్, సాయికుమార్ ఉప్పలయ్య, ఎండి.గౌస్, తాతరాఘవయ్య, సాదినేని జనార్దన్, సత్యనారాయణరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీహరి, సుధీర్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### పశువైద్యశిబిరం

నేలకొండపల్లి: మండలంలోని మండ్రాజుపల్లి లో బుధవారం మెగా పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వంద పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి, గాలికుంటు నివారణ టీకాలను వేశారు. మండల పశు వైద్యాధికారి టి.సంజయ్‌రెడ్డి, సర్పంచ్ నెల్లూరి అనురాధ, చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, వీఎల్‌ఓ విశాలక్ష్మి, గోపాలమిత్రలు తాజ్‌పాషా, నాగరాజు, నరేష్, రైతు ప్రతినిధులు భాస్కర్‌రావు, కన్నయ్య, రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### 100 పడకల ఆస్పత్రి ప్రకటనతో సంబురాలు



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల మండల ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. దీంతో ఆస్పత్రిలో శస్త్ర చికిత్స సేవలతో పాటు ఎమర్జెన్సీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. స్పెషలిస్టు డాక్టర్లు, డాక్టర్లు మొత్తం 20 మందికి పైగా సేవలందించనున్నారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎంపీపీ మంగీలాల్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న, డీసీసీబీ డైరెక్టర్ వేణు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### అన్నదానం, రక్తదాన శిబిరం



అన్నదానం ప్రారంభిస్తున్న ఏసీపీ, సీఐ తదితరులు

ఖమ్మంఅర్బన్/గాంధీ చౌక్: సినీ హీరో మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్ సేన జిల్లా అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యాన బుధవారం సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ ఆశ్రమంలో అన్నదానం ఏర్పాటుచేయగా, నగర ఏసీపీ గణేష్, అర్బన్ సీఐ శ్రీహరి, అన్నం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కిషోర్‌బాబు మాట్లాడుతూ త్వరలోనే ఖమ్మంలో కృష్ణ విగ్రహం ఏర్పాటుచేయనున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో బాణాల లక్ష్మణ్, చింతమల్ల గురుమూర్తి, రాంలక్ష్మణ్ రాథోడ్, ఏనుగు మహేష్, మాలోత్ రవి, ఇరుగు నవీన్ పాల్గొన్నారు. అలాగే, మహేష్‌బాబు పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని వర్తక సంఘం భవనంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తొలుత ఏసీపీ పీవీ గణేష్ కేక్ కట్ చేయగా సీఐలు సత్యనారాయణరెడ్డి, శ్రీహరి, కార్పొరేటర్ కమర్తపు మురళితో పాటు రుద్రగాని ఉపేందర్, డోన్‌వాన్ రవి పాల్గొన్నారు. అలాగే, కృష్ణ, మహేష్‌బాబు అభిమానుల సంఘం గౌరవ అధ్యక్షుడు తోట రంగారావుతో పాటు మునగాల బాలు, చింతమల గురుమూర్తి, జి.సుధాకర్, నాగార్జునపు బ్రహ్మం, ఎస్.వెంకన్న, కె.వెంకటేశ్వరరావు హాజరయ్యారు.